క్లుప్తంగా

కళాకారుడు రవికుమార్‌కు పురస్కారం

సత్తెనపల్లి: పట్టణానికి చెందిన వర్ధమాన పౌరాణిక కళాకారుడు బెజగం రవికుమార్‌కు జాతీయ పౌరాణిక నటశేఖర పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఒంగోలులో ఆంధ్రకేసరి విద్యా కేంద్రం జూనియర్, డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 19న జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా తెలుగు రాష్ట్రాలలో వివిధ రంగాల్లో ప్రావీణ్యం పొందిన కళాకారులకు గ్రేస్ ఫౌండేషన్, లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సేవా పురస్కారాలను ప్రదానం చేశారు. రవికుమార్‌కు బంగారు గజలక్ష్మి ప్రతిమ, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందించి సత్కరించారు. రవికుమార్ ప్రతిభను గ్రేస్ సంస్థల అధ్యక్షుడు షేలంరాజు, డాక్టర్ మహిత, డాక్టర్ రవిబాబు, మహబూబ్ బాషా, మస్తాన్‌రావు, లిటిల్ చాంప్స్ అధినేత బచ్చేశ్వరరావు అభినందించారు.

నీటి కుంటలో పడి వ్యక్తి మృతి



పెదకూరపాడు: బంధువుల నివాసానికి వెళ్లి తిరిగి వస్తూ ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి రాడ్‌బిల్డింగ్ మేస్త్రీ మృతి చెందిన ఘటన మండలంలోని 75 త్యాళ్లూరు గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, ఎస్సై వెంకట్రావు తెలిపిన వివరాల ప్రకారం తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామానికి చెందిన పగడాల ప్రసన్నకుమార్ (47) సోమవారం ఉదయం క్రోసూరు మండలం యర్రబాలెంలోని తన అత్త ఇంటికి వెళ్లాడు. తిరిగి వెళుతున్న సమయంలో మార్గమధ్యంలో మూల మలుపు వద్ద ద్విచక్రవాహనం అదుపు తప్పి పక్కనే ఉన్న నీటి కుంటలో పడింది. ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడికి భార్య ప్రసన్న ఉన్నారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు ఎస్సై వెంకట్రావు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమరావతి తరలిస్తామన్నారు.

కౌలురైతు ఆత్మహత్య



పెదకూరపాడు: అప్పుల బాధ తాళలేక కౌలు రైతు పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన పెదకూరపాడు గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై వెంకట్రావు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ఆనందపేటకు చెందిన మేకల సుదర్శనం (49) అప్పుల బాధతో ఈనెల 12న తన ఇంట్లో గడ్డి మందు తాగాడు. స్థానికులు సత్తెనపల్లి ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో ఈనెల 18న గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ సుదర్శనం సోమవారం మృతిచెందాడు. మృతుడి భార్య శివకుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

బాలికలు ఉన్నత చదువులు చదవాలి

రాజుపాలెం: మండలంలోని కేజీబీవీలో బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా డీబీఆర్‌సీ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు డీబీఆర్‌సీ రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప సోమవారం బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికలకు ప్రధానంగా నాలుగు హక్కులు కల్పించినట్లు తెలిపారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. డీబీఆర్‌సీ కోఆర్డినేటర్ గడ్డిపర్తి కోటిరత్నం, హెచ్‌వో జోతీర్మయి, ఉపాధ్యయులు పాల్గొన్నారు.

ఆడుదాం..ఆంధ్ర పోటీలు విజయవంతం చేయాలి



ముప్పాళ్ల: అన్ని గ్రామసచివాలయాల్లోను ఆడుదాం..ఆంధ్ర పోటీలను విజయవంతం చేయాలని ఎంఈఓ ఒంగోలు రాజు చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం..ఆంధ్ర కార్యక్రమం నిర్వహణపై మండల స్థాయి సమీక్షా సమావేశం సోమవారం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఎంఈఓ మాట్లాడుతూ డిసెంబరు 15 నుంచి 20వ తేదీ వరకు సచివాలయ స్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. డిసెంబరు 21 నుంచి జనవరి 4వ తేదీ వరకు మండలస్థాయిలోను, జనవరి 5 నుంచి 10వ తేదీ వరకు నియోజకవర్గస్థాయిలోను, జనవరి 11 నుంచి జనవరి 26వ తేదీ వరకు రాష్ట్రస్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. ప్రతి ఒక్కరిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిచేందుకు గాను సీఎంసజగన్ ఈ కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

ఆడుదాం ఆంధ్ర

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అడుదాం అంధ్ర కార్యక్రమంపై సోమవారం అమరావతిలో అవగాహన ర్యాలీ లలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు క్రీడలకు సంబంధించిన నినాదాలు చేస్తూ పాల్గొన్నారు. ఎంపీడీవో పావులూరు ఉమాదేవి, ఎంఈవోలు శ్రీనివాసరావు, శివబాబు, తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నిండాలంటే జగనే కావాలి

- గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ
- లక్కరాజుగార్లపాడులో అట్టహాసంగా 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం



లక్కరాజుగార్లపాడు గ్రామంలో మాట్లాడుతున్న నిమ్మకాయల రాజ నారాయణ

సత్తెనపల్లి: పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సీఎంగా మరోసారి కొనసాగాలని గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ అన్నారు. సత్తెనపల్లి మండలం లక్కరాజుగార్లపాడు గ్రామంలో సోమవారం నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి రావాలన్నారు. నాలుగున్నరేళ్లలో అవినీతి రహితంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందించారన్నారు. కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకం అందేలా చేశారన్నారు. ముందుగా గ్రామంలో జరిగిన రూ.437.65 లక్షల అభివృద్ధి, రూ.30,22,13,003 సంక్షేమ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. గ్రామంలో బస చేసేందుకు ఉపక్రమించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తంరావు, వ్యవసాయ సలహా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు విజయభాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు డాక్టర్ మక్కెన అచ్చయ్య, గోపిదేశి శివయ్య, లక్ష్మీరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిల్కా జైపాల్, ఎంపీటీసీ జొన్నలగడ్డ మానికా సాగర్, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, కొండవీటి సాంబయ్య, నందిగామ యల్లమంద, కార్యకర్తలు, వలంటీర్లు ఉన్నారు.

జగనన్న పాలన స్వర్ణ యుగం

సత్తెనపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన స్వర్ణ యుగాన్ని తలపిస్తుందని ఆరో వార్డు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ సదనం సత్యవాణి అన్నారు. పట్టణంలోని ఐదు, ఆరు వార్డులకు సంబంధించి ఐదవ సచివాలయంలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో అభివృద్ధి, సంక్షేమ క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు.



మల్లాది సచివాలయంలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మేకల హనుమంతరావు

కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఎన్.సాంబశివరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, తదితరులు ఉన్నారు.

మల్లాదిలో వై ఏపీ నీడ్స్ జగన్...

అమరావతి: మండల పరిధిలోని ధరణికోట-1 గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ మేకల హనుమంతరావు ప్రారంభించారు. తొలుత సచివాలయంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రూ.27.27 కోట్ల సంక్షేమ, అభివృద్ధి పనుల రూపంలో ధరణికోట గ్రామానికి అందించారన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు అమలు కావాలంటే వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి రావాలన్నారు. భవిరిశెట్టి హనుమంతరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ధరణికోట అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు.



సంక్షేమ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కౌన్సిలర్ సదనం సత్యవాణి

కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కొండవీటి కోటేశ్వరరావు, కొండవీటి నారాయణ, ఈవోపీఆర్డీ గంగాధర్, పలువురు గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఒక్క సచివాలయం పరిధిలోనే రూ.35కోట్ల అభివృద్ధి, సంక్షేమం

నకరికల్లు: సంక్షేమ, అభివృద్ధి ఫలాలను పేదలకు చేరువచేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ నాయకులు పక్కాల సూరిబాబు అన్నారు. స్థానిక సచివాలయం-2 పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. సంక్షేమ, అభివృద్ధి పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకరికల్లు-2 సచివాలయం పరిధిలోని 10,748 మంది లబ్ధిదారులకు డీబీటీ ద్వారా రూ.21,50,68,170, నాన్ డీబీటీ ద్వారా రూ.10,13,86,883 అందించారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు రూ.3.10 కోట్లు వెచ్చించారన్నారు. మొత్తం ఒక్క సచివాలయం పరిధిలోనే రూ.34.75 కోట్లు అభివృద్ధి, సంక్షేమం ద్వారా ప్రభుత్వం అందించిందన్నారు. కుల.మత,పార్టీలకు అతీతంగా ప్రజలకు మేలుచేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని అన్నారు. వైస్ ఎంపీపీలు మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, దూదేకుల హుస్సేన్‌బీ బాషా, శాగం చంద్రశేఖర్‌రెడ్డి, రుసుం శ్రీనివాసరావు, జూలకంటి సతీష్, పరసా వెంకటేశ్వర్లు, పరసా సాంబయ్య పాల్గొన్నారు.



వెంకటాయపాలెంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఎంపీపీ పద్మా వెంకటేశ్వరరెడ్డి

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన

బెల్లంకొండ: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. మండలంలోని వెంకటాయపాలెంలో సోమవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యాక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామ సచివాలయాన్ని సందర్శించి ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం గ్రామ ప్రధాన కూడలిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా, అవినీతి రహిత పాలన సాగించేందుకు ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరెడ్డి, గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు, మండల సచివాలయ కన్వీనర్ గాదె మిల్లు వెంకటరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ భద్రయ్య, మర్రి ప్రసాదరెడ్డి, చింతారెడ్డి సాయిరెడ్డి, గ్రామ సర్పంచ్ దేసు మల్లీశ్వరి, ఎంపీటీసీ చిట్టిశెట్టి శివనాగమణి, దేసు బ్రహ్మం, కారుమూరి చినతిరుపతయ్య, భుక్యా రామకోటినాయక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గృహ సారథులు పాల్గొన్నారు.

బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత



క్రోసూరు: క్రోసూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అచ్చంపేట మండలానికి చెందిన ఇరువురు బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు సోమవారం అందజేశారు. వివరాల్లోకి వెళితే అచ్చంపేట మండలం గింజుపల్లితండాకు చెందిన ధారావత్ చిరంజీవి నాయక్ ఐదు సంవత్సరాల కుమార్తె మోక్షితకు కాళ్లు వంకర తిరిగి నడవలేని పరిస్థితిలో ఉండటంతో ఆపరేషన్‌కు రూ.2 లక్షలు అవసరమని వైద్యులు తెలిపిన విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావటం జరిగింది. అదేవిధంగా అచ్చంపేట మండలం నీలేశ్వరపాలెం తండాకు చెందిన రమేష్ నాయక్ కిడ్నీల వ్యాధితో బాధపడుతున్న సమస్యను ఎమ్మెల్యేకు చెప్పటం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఇటీవల సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాచర్ల వచ్చిన సందర్భంగా బాధితులను అక్కడి స్పందన సెల్‌కు తీసుకెళ్లగా, స్పందించిన సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి ఒక్కొక్కరికి రూ.లక్ష చెక్కును మంజూరు చేశారు. వాటిని సోమవారం ఎమ్మెల్యే బాధితులకు అందచేయటం జరిగింది. క్రోసూరు, అచ్చంపేట వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సిమెంట్‌రోడ్డుకు శంకుస్థాపన



స్థానిక బండచేను కాలనీ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అమరావతి: స్థానిక బండచేనుకాలనీలో రూ.10 లక్షల ఎంపీ లాడ్స్ నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సోమవారం పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన కాలనీవాసులతో మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇచ్చిన హామీ మేరకు కాలనీ వాసుల అవసరాలకు ఉపయోగపడే విధంగా సిమెంట్‌రోడ్డు నిర్మాణం చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, మండల జేసీఎస్ కన్వీనర్ నాయుడురాంబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు మంగిశెట్టి కోటేశ్వరరావు, అలా లక్ష్మీనారాయణ, నందూరు కరుణకుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రానికి వైఎస్ జగన్ ఎంతో అవసరం

మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి

రుద్రవరం(ముప్పాళ్ల): ప్రతి ఒక్కరి సంక్షేమాభివృద్ధికి నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమని మాజీ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి అన్నారు. మండలంలోని రుద్రవరం గ్రామంలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఒక్కడికే సాధ్యమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 98శాతం పూర్తి చేశారన్నారు. మరలా రాష్ట్రానికి జగన్‌మోహన్ రెడ్డినే ముఖ్యమంత్రిగా చేసుకునేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల లబ్ధిని వివరించే డిస్‌ప్లేబోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి



రుద్రవరంలో డిస్‌ప్లేబోర్డును ఆవిష్కరిస్తున్న మాజీ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వరరెడ్డి

పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో బస చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రామలింగారెడ్డి, మండల కన్వీనర్ శ్రీనివాసరావు, మండల సచివాలయాల జేసీఎస్ కన్వీనర్ వెంకటేశ్వరరెడ్డి, ఉప సర్పంచ్ గురవారెడ్డి, ముప్పాళ్ళ సొసైటీ అధ్యక్షుడు సాయిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, బ్రహ్మారెడ్డి, సచివాలయ కన్వీనర్లు పున్నారెడ్డి, అగస్టీన్‌బాబు, లక్ష్మీ, గృహసారథులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మంచి జరగాలంటే మళ్లీ జగనే రావాలి

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట: కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాలకు మంచి జరగాలంటే మళ్లీ జగనే సీఎం కావాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మండలంలోని వేల్పూరులో సోమవారం రాత్రి జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే ఎందుకు సీఎం కావాలి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. దివంగత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని ప్రజలతో మమేకమయ్యారు. ఇంటింటికి తిరిగి జగనే మా నమ్మకం బ్రోచర్స్ పంపిణీ చేశారు. గత నాలుగున్నరేళ్లలో గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుత సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనే మళ్లీ సీఎం కావాలన్నారు నాలు. గ్రామా గ్రామాన సచివాలయాలు, రైతు



వేల్పూరులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజలవద్దకు ప్రభుత్వాన్ని తీసుకువచ్చారన్నారు. ఎవరి పాలనలో మంచి జరిగిందో, ఎవరి ప్రభుత్వంలో నేరుగా అర్హులందరూ లబ్ధి పొందారో ఆలోచించుకోవాలన్నారు. వేల్పూరులో రూ.28 కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేశామని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, పార్టీ నాయకులు పొన్నెకంటి కుమారస్వామి, నల్లపాటి సూర్యనారాయణ పాల్గొన్నారు.

హరహర మహాదేవ శంభో శంకర

- మారుమోగిన శివనామ స్మరణ
- భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు

సత్తెనపల్లి: హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులు పరమేశ్వరుని ఆరాధించారు. కార్తీక మాసం పురస్కరించుకొని పట్టణంలోని అచ్చంపేట రోడ్‌లో గల అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయం, అమ్మిశెట్టి వారి వీధిలోని త్రికోటేశ్వర స్వామి దేవాలయం, గుంటూరు రోడ్‌లోని సనారి వీరబ్రహ్మేంద్ర ఆశ్రమం, పెద్దమక్కెనలోని గంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి దేవాలయంతో పాటు పట్టణం, మండలంలోని వివిధ శైవ క్షేత్రాల్లో సోమవారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో శైవ క్షేత్రాలకు చేరుకొని కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తుల రద్దీ పెరగడంతో ఆలయాల్లో ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరమశివునికి బిల్వార్చన, తదితర పూజలు నిర్వహించారు. ఆయా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక సోమవారం పూజలు

అచ్చంపేట: కార్తీకమాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక హరిహర క్షేత్రంలోని గంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామివారి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అచ్చంపేటకు మూడు కిలోమీటర్ల దూరంలోని నీలేశ్వరపాలెంలో స్వయంభు నీలకంఠేశ్వరస్వామి దేవాలయంలో పూజలు, అభిషేకాలు నిర్వహించారు.చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. చామర్రు కృష్ణానది ఒడ్డున ఉన్న విఘ్నేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు పవిత్ర కృష్ణానదిలో కార్తీక స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

శివాలయాల్లో కార్తీకమాస ప్రత్యేక పూజలు

ముప్పాళ్ల: మండలంలోని పలు ఆలయాల్లో కార్తీక సోమవారం సందర్భంగా స్వామి వార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారు జామునే భక్తులు ఆలయాలకు చేరి స్వామి వారిని దర్శించుకొని ఉపవాసదీక్ష చేపట్టారు. మండల కేంద్రం ముప్పాళ్లలోని పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి, అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి, మాదలలోని సాగరేశ్వరస్వామి, దమ్మాలపాడు గ్రామంలోని శంభులింగేశ్వరస్వామి, నార్నెపాడులోని భీమేశ్వరస్వామి, లంకెలకూరపాడులోని గంగా పార్వతి సమేత ఓంకారేశ్వరస్వామి, చాగంటివారిపాలెంలోని జగన్నాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. సాయంత్రం దీపోత్సవం నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.



పెద్దమక్కెనలో ప్రత్యేక అలంకరణలో శివలింగం



భక్తులకు దర్శనం ఇస్తున్న పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి

భక్తిశ్రద్ధలతో కార్తీకమాస పూజలు

నకరికల్లు: కార్తీకమాసం తొలి సోమవారం పురస్కరించుకొని ప్రముఖ ఆలయాల్లో విశేష పూజలు చేశారు. చేజర్లలోని శ్గంగా భ్రమరాంబ సమేత కపోతేశ్వరస్వామి ఆలయం, నర్సింగపాడులోని అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం, గంగా అన్నపూర్ణా సమేత మరకతలింగ చంద్రమౌళీశ్వరస్వామి ఆలయం, దేచవరం, గుండ్లపల్లి గ్రామాల్లోని మల్లేశ్వరస్వామి దేవస్థానం అలాగే పలుగ్రామాల్లోని ఆలయాల్లో విశేష పూజలు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి దీపార్చనలు చేశారు. ఆయా అలయాల అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారికి విశేషద్రవ్యములతో అభిషేకాలు చేసి అమ్మవారిని, స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. విశేష అలంకరణలో ఉన్న స్వామివార్లను దర్శించుకున్న భక్తులు మొక్కులు చెల్లించారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక సోమవారం

పెదకూరపాడు: కార్తీక సోమవారం పురస్కరించుకుని భక్తులతో శివాలయాలు కిటకిటలాడాయి. పెదకూరపాడులోని పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయంలో తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో కార్తీక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. నాగేంద్రస్వామి దేవాలయం, 75 త్యాళ్లూరులోని శివాలయం చినమక్కెన గ్రామంలోని శివాలయం, భక్తులతో కిటకిటలాడాయి.

లక్ష్యసాధనకు గ్రంథాలయ సందర్శన చేయాలి

అమరావతి: పేదవిద్యార్థులు, యువకులు, తాము నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు తప్పని సరిగా గ్రంథాలయ సందర్శన చేయాలని ఎంపీపీ మేకల హనుమంతరావు అన్నారు. సోమవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో వారోత్సవాల ముగింపు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు విజ్ఞాన సముపార్జన కోసం అనేక పుస్తకాలను అధ్యయనం చేయాలన్నారు. పోటీ పరీక్షలకు బయట మార్కెట్‌లో దొరకని పుస్తకాలు అనేకం గ్రంథాలయంలో అందుబాటులో ఉంటాయన్నారు. ధాన్యకటక బుద్ధవిహార ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వావిలాల సుబ్బారావు మాట్లాడుతూ గ్రంథాలయాలను ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక గ్రంథాలయాధికారి ఎం వెంకాయమ్మ ఆధ్వర్యంలో గత వారంరోజులుగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 శివబాబు, వైఎస్సార్‌సీపీ నాయకుడు విన్నకోట శివయ్య పాటు పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

క్రోసూరు: స్థానిక గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో వారం రోజులుగా నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి గ్రంథాలయ అధికారి వై.వీరాంజమ్మ అధ్యక్షత వహించగా ఎంపీడీవో బి.మహేష్, ఈవోపీఆర్డీ పి.శివరామయ్య పాల్గొని విద్యార్థులకు గ్రంథాలయాల వలన కలిగే ప్రయోజనాల గురించి తెలిపారు. ఎంపీపీఎస్ (మెయిన్) ఉపాధ్యాయులు పద్మావతి, సిలార్బా, షణ్ముఖరెడ్డి, పి.శ్రీనివాసరావు, గ్రామపెద్దలు మైసూరుబాబు, సాంబశివరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



పోటీల్లో బహుమతులు పొందిన విద్యార్థులు

పోటీ పరీక్షలకు గ్రంథాలయాలు

రాజుపాలెం: పోటీ పరీక్షలలో పాల్గొనే యువతీ యువకులకు గ్రంథాలయాలు ఉపయోగపడతాయని తహసీల్దారు ఎ.నళిని తెలిపారు. మండలకేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం సోమవారం నిర్వహించారు. శాఖా గ్రంథాలయ అధికారి కేఎస్ఎస్ ప్రసాద్, తహసీల్దారు కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కె.కవిత, ఉపాధ్యాయులు ఎస్ఏ సత్తార్, హరిబాబు, అనసూర్య, నరసింహారావు, వెంకటేష్ పాల్గొన్నారు.

పెదకూరపాడులో....

పెదకూరపాడు: 56వ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా పెదకూరపాడు, 75 త్యాళ్లూరు జెడ్పీ పాఠశాలల్లో పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.



క్రోసూరులో బహుమతులతో విద్యార్థులు

ప్రధానోపాధ్యాయుడు రమణారావు, శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ విజ్ఞానాన్ని పంచే భాండాగారాలు గ్రంథాలయాలని, ఎందరినో ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దిన సరస్వతి నిలయాలు అన్నారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ కొర్రపాటి వాణి, స్కూల్ చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, తెలుగు ఉపాధ్యాయని హైమావతి, అనురాధ, నాగూల్‌మీరా పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీతత్వం ఎంతో అవసరం

సత్తెనపల్లి: విద్యార్థులకు పోటీతత్వం ఎంతో అవసరం అని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు అన్నారు. వైఎస్సార్ మెమోరియల్ శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకల్లో సోమవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. . సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి-1 శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి -2 రాఘవేంద్రరావు, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు, రిటైర్డ్ అధ్యాపకుడు సీహెచ్ ఉమామహేశ్వర రావు, సామాజిక వక్త ఈదర గోపీచంద్‌లు మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లోని విజేతలను ప్రకటించి బహుమతులు ప్రదానం చేశారు.

ఓటర్ల జాబితాల్లో సవరణలపై దృష్టి పెట్టాలి

ముప్పాళ్ల: ఓటర్ల జాబితాల్లో సవరణలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తహసీల్దార్ ఎం.భవానిశంకర్ చెప్పారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో సోమవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ చనిపోయిన వారి ఓటును వెంటనే తొలగించాలని, ఓటు కోసం అందిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి అర్హులైతే ఓటు హక్కు పొందేలా చూడాలన్నారు. ఆన్‌లైన్‌లో అందిన అర్జీలకు 30 రోజుల్లోపు పరిష్కారం చూపాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ , ఆయా గ్రామాల బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

బాలిక విద్యపై అవగాహన సమావేశం

రాజుపాలెం: బాలల హక్కులను పరిరక్షించడంలో విద్య అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని సర్పంచ్ పులిబండ్ల అశోక్ తెలిపారు. మండలంలోని కేజీబీవీలో హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ బాలికల దినోత్సవం సందర్భంగా బాలిక విద్యపై అవగాహన సమావేశం నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ బాలికల విద్యకోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వినూత్న పథకాలను ప్రవేశపెట్టిందని చెప్పారు. అనంతరం చలికోట్లు, పదవ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో
మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
(సత్తెనపల్లి, పెదకూరపాడు)
99516 02950
Office mail : sakshigntadvt@gmail.com